క్లుప్తంగా

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య

రంగంపేట: పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని రాజమహేంద్రవరం ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య ఆదేశించారు. రంగంపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆమె తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. పలు కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు గుర్తించి, త్వరగా పరిష్కరించాలని ఎస్సై శివప్రసాద్‌ను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఏడీబీ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నందున, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్దేశించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ

బిక్కవోలు: మండలంలోని బిక్కవోలు ఉన్నత పాఠశాలను విద్యా శాఖ ఆర్‌జేడీ జి.నాగమణి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలందరికీ పుస్తకాలు, యూనిఫారం ఇచ్చారో, లేదో తనిఖీ చేశారు. టెన్త్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఎంఈవో సీహెచ్‌సీ సత్యనారాయణ, హెచ్‌ఎం రమాదేవి ఉన్నారు.

సహకార సిబ్బందికి శిక్షణ

రాజానగరం: కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో కాకినాడ జిల్లాలోని వ్యవసాయ సహకార ప్రాథమిక సంఘాల ప్రతినిధులకు ఇస్తున్న శిక్షణా తరగతుల్లో మంగళవారం వర్మీ కంపోస్టు తయారీపై అమలాపురానికి చెందిన అభ్యుదయ రైతు అడ్డాల గోపాలకృష్ణ అవగాహన కలిగించారు. పంటల్లో సమగ్ర పోషకాల యాజమాన్యం అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని కేవీకే ప్రధానాధికారి డాక్టర్ వీఎస్‌జీఆర్ నాయుడు తెలిపారు.

అన్ని సదుపాయాలూ ఉండాలి

సీతానగరం: ప్రైవేట్ స్కూళ్లలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎంఈఓ కె.స్వామినాయక్ ఆదేశించారు. మంగళవారం మండల రీసోర్స్‌సెంటర్‌లో ప్రైవేట్ స్కూళ్ల యాజమానులతో సమావేశం నిర్వహించారు. కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రత్యేకావసరాల విద్యార్థులకు ర్యాంపులు తప్పనిసరిగా ఉండాలన్నారు.



రామవరంలో వైఎస్సార్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కృష్ణారెడ్డి తదితరులు



బిక్కవోలులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



కొంకుదురులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కుతుకులూరులో వైఎస్సార్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

రాజన్నా.. నిను మరువలేం..

- వాడవాడలా దివంగత మహానేత వైఎస్సార్ జయంతి
- బడుగు, బలహీన వర్గాల ఆత్మ బంధువుకు ఘన నివాళులు

అనపర్తి: బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సారథి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అనపర్తిలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పార్టీ శ్రేణులతో కలసి స్థానిక దేవీచౌక్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, సామాన్యునికి ఆర్థిక భరోసాతో పాటు, ఎన్నో అద్భుత పథకాలను ప్రవేశపెట్టి వారి మనసుల్లో దేవుడిగా నిలిచారన్నారు. పార్టీ అనపర్తి మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ అధ్యక్షుడు, రంగంపేట మండల ఇన్‌చార్జి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సత్తి వెంకటరెడ్డి, వెలగల లక్ష్మీనారాయణరెడ్డి, సత్తి గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీలు కొండేటి భీమేష్, ఏడుకొండలు, బండారు శ్రీను, జమ్మి, బియ్యంకొట్టు సత్తిబాబు, గుంటూరు శ్రీను, చింతా శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు యాసిడ్ రాము, డేవిడ్‌రాజు, కృష్ణ, వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసంశెట్టి సూర్యనారాయణరావు, బుల్లి వెంకటరెడ్డి, తిరగటి శివ, షేక్ ఇబ్రహీం, షేక్ జాఫర్, షేక్ నాయబ్ రసూల్, షేక్ లాలాసాహెబ్, షేక్ సికిందర్, షేక్ మీరా, నూతిక ప్రకాష్, నూతిక వీరమనోహర్, నూతిక నేసులు, ఆముదాళ్ల అశోక్, తాడి శ్రీనివాసరెడ్డి, నందిక చిన్నారావు, గోపి, ప్రవీణ్, మండ శ్రీను, సత్తి పోతారెడ్డి, మల్లిడి సునీల్‌రెడ్డి, తేతలి బుల్లయ్య, తేతలి అజయ్‌కుమార్, ర్యాలీ కృష్ణ, కానూరి కృష్ణ, మణికంఠ, పిల్లి నాగేశ్వరరావు, చిట్టూరి వెంకటేష్, కాదా దుర్గారావు, చిట్టూరి పుండరీవాసు, చింతా సుబ్బారెడ్డి, చొల్లంగి ఏడుకొండలు, అంసూరి వెంకటరమణ, నాగమల్లేశ్వరరావు, ఆదిత్యారెడ్డి పాల్గొన్నారు.



రంగంపేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

రామవరంలో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్, మాజీ ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుతుకులూరు గ్రామ కమిటీ అధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యులు కేక్ కట్ చేశారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు, వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పడాల దుర్గారెడ్డి, ఉప సర్పంచ్ సబ్బెళ్ల నాగిరెడ్డి, మండల యువత అధ్యక్షుడు పులగం వీర్రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సత్తి రాజశేఖరరెడ్డి, జూనియర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ రథ సారథి

బిక్కవోలు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ సంక్షేమ రథ సారథి అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా బిక్కవోలు మండలంలో ఘనంగా నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బిక్కవోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, గువ్వల సత్తిరెడ్డి, తమ్మిరెడ్డి నాగశ్రీనివాసరెడ్డి, కొంకుదురు పివి, భీమన్న పాల్గొన్నారు. పార్టీ పందలపాక గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తి హరి ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, బొడ్డు ముత్యాలరావు, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, కొంకుదురులో సర్పంచ్ సత్తి వీరమణి, మాజీ సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా, ఎంపీటీసీలు కొంకుదురు పివి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, ఎస్వీ సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాపవరంలో సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, రంగాపురం సర్పంచ్ గండికోటి వీరభద్రరావు, తొస్సిపూడిలో పార్టీ గ్రామ అధ్యక్షులు నల్లమిల్లి త్రినాథ్‌రెడ్డి(బాబి), కర్రి సుబ్బారెడ్డి, ద్వారంపూడి వీరరెడ్డి, మాజీ సర్పంచ్ విస్సాకోటి సుబ్బారావు, గుబ్బాల అన్నవరం, పల్లెవెల జార్జి, తేతలి శ్రీనివాసరెడ్డి, గంగా అబ్బులు, మెల్లూరు కొమ్మన ఆనంద్, బలభద్రపురం, ఊలపల్లి, ఆరికరేవుల, ఇల్లపల్లి గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



పెదపూడిలో వైఎస్సార్ విగ్రహానికి నాయకుల నివాళులు

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

రంగంపేట: ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్ సీపీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. రంగంపేటలోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేలు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలాటి నాగేశ్వరరావు, జిల్లా నాయకుడు అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సుభద్రంపేటలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, యువజన విభాగం అధ్యక్షుడు పేపకాయల మణికంఠ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. గ్రామ కన్వీనర్ మలిరెడ్డి బలరామ్మూర్తి, గుద్దటి గంగాధరం పాల్గొన్నారు. సింగంపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ తుట్టా శివశంకరఆనంద్, ఎంపీటీసీ మేడిశెట్టి సుబ్బన్న, ఉప సర్పంచ్ సోమిశెట్టి అప్పారావు, గ్రామ కన్వీనర్ గొల్లపల్లి వీరబాబు, కె.సతీష్ తదితరులు పాలొన్నారు. ఈలకొలనులో జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. దొడ్డిగుంట గ్రామంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. వడిశలేరులో కొల్లాటి ఇజ్రాయేలు, మర్రిపూడిలో పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, వేము చిరంజీవి, నల్లమిల్లిలో నల్లా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో, జి.దొంతమూరులో సర్పంచ్ గోలి రమణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



సింగంపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నల్లా శ్రీనివాసరావు, పార్టీ శ్రేణులు

పేదల ఆరాధ్య దైవం

పెదపూడి: సంక్షేమ ఫలాలను అందించి బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ ఆరాధ్య దైవమయ్యారని వైఎస్సార్ సీపీ నేత కాకర సాయిబాబు, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్ అన్నారు. పెదపూడి గ్రామంలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి.

మనసున్న నాయకుడు వైఎస్సార్

మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలని, పేదలందరికీ ప్రభుత్వ సాయం అందాలనే ఉద్దేశంతో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం తపన పడే మనసున్న నాయకుడిగా ఆయన కీర్తి అజరామరం కొనసాగుతుందన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా దివాన్‌చెరువులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ, వైఎస్సార్‌తో జక్కంపూడి కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని, తన భర్త రామ్మోహనరావుకు ఆయనకున్న గురుశిష్యుల బంధాన్ని గుర్తు చేశారు. పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, అనుబంధ విభాగాల ప్రతినిధులు గంగిశెట్టి సోమేశ్వర్రావు, అనదాస సాయిరామ్, కొండపల్లి దుర్గారావు, కోలపాటి వెంకన్న, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



దివాన్‌చెరువులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న జక్కంపూడి రాజా

ఘనంగా జయంతి వేడుకలు

స్థానిక వైఎస్సార్ జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీకృష్ణపట్నంలో మండల మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని పండుగలా జరుపుకొన్నారు. శ్రీకృష్ణపట్నం, ఎస్సీ కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి చల్లా వెంకట్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. నరేంద్రపురం, నందరాడ, రాధేయపాలెం, ముక్కినాడ, పుణ్యక్షేత్రం తదితర గ్రామాల్లో వేడుకలు జరిగాయి.

సంక్షేమ పథకాల సారథి

కోరుకొండ: ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న సంక్షేమ సారథి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా కనకరాజు కొనియాడారు. కాపవరంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. పార్టీ నాయకుడు కంటే వినయ్‌తేజ, సీనియర్ నాయకుడు క్రొవ్విడి సత్రాజు మాట్లాడారు. దోసకాయలపల్లి, గాడాల, శ్రీరంగపట్నం, కోటికేశవరం, మధురపూడి, గుమ్ములూరు.



సీతానగరంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

కణుపూరు, కోటి, నర్సాపురం గామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. జెడ్పీటీసీ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాంబాబు, కాపవరం ఉప సర్పంచ్ బయ్యే గణికలమ్మ, కోరుకొండ ఉప సర్పంచ్ నేతుల చిన్ని, ఎంపీటీసీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ ముడే సింధూ దివ్య, నీరుకొండ బాబ్జి, హరిశ్చంద్రప్రసాద్‌రెడ్డి, బొరుసు బద్రి, అయిల రామకృష్ణ, బుజ్జియ్య, బాందపూడి శ్రీను, గుడాల పెద్దచిన్నయ్య పాల్గొన్నారు.



కాపవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు

సీతానగరం: రాష్ట్ర ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్ అన్నారు. స్థానిక మదర్‌థెరిస్సా సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వలవల వెంకట్రాజు, మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు, సర్పంచ్ కోంద్రపు ముత్యాలు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, వలవల సత్తిబాబు, చిర్రవూరి మధుసూదనరావు, వలవల కొండబాబు, పెదపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చినకొండేపూడిలో వైఎస్సార్ సీపీ ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పోలినాటి ఈశ్వరుడు ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్‌లో విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. వంద మంది ఎస్సీ వృద్ధులకు గొడుగులు పంపిణీ చేశారు. సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, నాయకులు కోనే ఇంద్ర, వడ్లమూరి దివాకరరాజు, మేడిశెట్టి చిన్నికృష్ణ, యర్రంశెట్టి బాబులు, కె.రామకృష్ణ, చిడిపి బంగారయ్య, బచ్చు మరార్జీ, ముదునూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు. కాటవరంలో పార్టీ కో–కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తాడేపల్లి వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు. చీపురుపల్లిలో పార్టీ నాయకుడు మన్నెల్లి వెంకట్రావు, సింగవరం ఎస్సీపేటలో పార్టీ నాయకుడు అంబటి రమణ ఆధ్వర్యంలో జయంతి జరిగింది.



చినకొండేపూడిలో వృద్ధులకు గొడుగులు పంపిణీ చేస్తున్న పార్టీ నేత ఈశ్వరుడు తదితరులు



శ్రీకృష్ణపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ప్రతి గడపకూ చంద్రబాబు మోసాలు

- ఏడాది పాలనలో వేధింపులు తప్ప అభివృద్ధి లేదు
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి
- జి.మామిడాడలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం

పెదపూడి: అబద్ధాలు, వెన్నుపోటు చంద్రబాబు అధికారంలోకి రావడానికి మెట్లు అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో మంగళవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మేనిఫెస్టోని పవిత్ర గ్రంథంగా భావించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఏడాదిలోనే పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో చిత్తశుద్ధితో అమలు చేసిన సంక్షేమ పథకాలు, విధానాలను, ప్రస్తుతం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ వాటిని విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వ మోసపూరిత విధానాలపై ప్రజలను చైతన్యపరచాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు చూపించి, ఏ విధంగా మోసం చేశారో తెలియజేయాలని పార్టీ శ్రేణులకు నిర్దేశించారు. ఏడాది కాలంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు చేసిన అరాచకాలను ప్రజలకు గుర్తుచేయాలన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇబ్బందులు ఎదుర్కొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అధినేత వైఎస్ జగన్ చెప్పినట్లు 2.0లో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

సంక్షేమంపై మాట్లాడలేని ఎమ్మెల్యే

స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పార్టీ మారి ఎమ్మెల్యే అయినా, ఆయన సంక్షేమ పథకాలపై అసెంబ్లీలో మాట్లాడలేదని డాక్టర్ సూర్యనారాయణరెడ్డి విమర్శించారు. అలాగే రైతులకు రైతు భరోసా, ధాన్యం విక్రయించిన సీఎంఆర్ బకాయిలు ఇప్పించలేదని మండిపడ్డారు. ఇప్పుడు దౌర్జన్యాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులు.. మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే ఊళ్లు వదిలిపోయే పరిస్థితి నెలకొంటుందని హెచ్చరించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా స్థానిక సూర్యదేవాలయం ఎదురుగా ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మహిళా నాయకురాలు నందిక ప్రమీలకు తినిపించారు. అనంతరం అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి విజయరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి నాగుమళ్ల వీరభద్రరావు, మండల కన్వీనర్ గుత్తుల రమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి, పార్టీ నాయకులు ద్వారంపూడి వెంకటరెడ్డి(చింతపండు), కర్రి వీర్రెడ్డి, మేడపాటి తాతారెడ్డి, కోసూరి వాసు, కర్రి శ్రీవెంకటరెడ్డి, కేతా శ్రీను, సమ్మంగి దుర్గాప్రసాద్, సుందరపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల ఇండస్ట్రీకి చంద్రబాబు ఎండీ



సమావేశంలో మాట్లాడుతున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన
- 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ'లో మండిపాటు

రాజానగరం: రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజా సంక్షేమం గురించి ఆలోచించే తెలివితేటలు లేవని, ప్రజలను బురిడీ కొట్టించేలా ఏర్పాటు చేసుకున్న అబద్ధాల ఇండస్ట్రీకి ఆయన ఎండీ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని దివాన్‌చెరువులోని డీబీవీ రాజు కల్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ఎన్నికల సమయంలో అప్పటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మించిన సంక్షేమ పథకాలను అమలు చేస్తానంటూ చంద్రబాబు తన మాయమాటలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చి ఏడాదవుతుందని గుర్తు చేశారు. ఈ ఏడాది కాలంలో ఏ ఒక్కటీ కొత్త పథకాన్ని తీసుకురాలేదని, గత ప్రభుత్వం అమలు చేసిన వాటిలో ఒకటి, రెండు పథకాల పేర్లు మార్చి అమలు చేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం పథకాలు రూపొందించాలంటే మనస్సు ఉండాలని, అది చంద్రబాబుకు లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న ప్రతిపక్షంపై అధికారం బలంతో తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. నిజాలను చూపించే టీవీ చానళ్ల ప్రచారాలను అడ్డుకుంటున్నారని విమర్శించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని జక్కంపూడి రాజా విమర్శించారు. రెండు రోజుల క్రితం నెల్లూరులో మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ఆయన ఉదహరించారు. పాలకులు చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తుంటే దాడులు చేయడం, ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాలు చేపడుతుంటే పోలీసు జులుంతో అడ్డుకోవడం వంటి చర్యలను చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా, ఆటవిక పాలనలో ఉన్నామా అనిపిస్తుందన్నారు.

ఇదే పంథాలో రాజానగరం నియోజకవర్గంలో కూడా అధికార పార్టీ పెద్దల నిరంకుశ ధోరణిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా తనలో మంచితనాన్నే చూశారని, పార్టీ కేడర్‌ని బాధపెట్టేలా పాలకులు వ్యవహరిస్తే మాత్రం దివంగత నేత జక్కంపూడి రామ్మోహనరావు బిడ్డగా తనలోని రెండో కోణాన్ని చూస్తారని హెచ్చరించారు. అధికారంలో ఉన్నాం కదా అని విర్రవీగితే కాలం ఎల్లకాలం ఒకేలా ఉండదనే విషయాన్ని తెలుసుకోవాలని హితవుపలికారు. ఏడాది కూటమి పాలనను చూసి, ప్రజలంతా తప్పు చేశామని తిట్టుకుంటున్నారన్నారు. నిరంతరం ప్రజలకు అండగా నిలబడి, పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని క్యాడర్‌కి సూచించారు. త్వరలో మహిళా విభాగాన్ని ఏర్పాటుచేస్తామని తెలిపారు.

'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో'

ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గుర్తు చేస్తూ రూపొందించిన రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' క్యూఆర్ కోడ్‌ని సమావేశంలో ప్రదర్శించారు. దీనిపై అడబాల జగదీష్ వివరించారు. పార్టీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, అనుబంధ విభాగాల ప్రతినిధులు గంగిశెట్టి సోమేశ్వర్రావు, అనదాస సాయిరామ్, కొండపల్లి దుర్గారావు, కోలపాటి వెంకన్న, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.